సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 15 డిసెంబర్ 2024 పేజీలు 8

స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలతో..

# దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆయన ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. “2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో 2

# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



- దోకిపర్రు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం
- గుడ్లవల్లేరు మండలంలో పీ4 విధానంలో భాగస్వామ్యం కావాలని మేఘా కృష్ణారెడ్డిని కోరిన సీఎం
- మండల పరిధిలోని బీపీఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు అంగీకరించిన కృష్ణారెడ్డి

**నందివాడ/గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ.వీ కృష్ణారెడ్డి దంపతులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయం నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ‘వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కృష్ణారెడ్డి దంపతులు బాగా అభివృద్ధి చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో పేదరిక మిగతా 2లో



# మంగళగిరి ఎయిమ్స్ సభ్యులుగా ఎంపీ బాలశౌరి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్‌కు సభ్యులుగా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ఎన్నిక అయ్యారు. శుక్రవారంతో ముగిసిన ఎన్నిక ప్రక్రియలో మంగళగిరి ఎయిమ్స్ పరిపాలన కమిటీ సభ్యులుగా లోక్ సభ తరపున మచిలీపట్నం ఎంపి బాలశౌరి, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అలియాస్ చిన్ని ఎన్నిక అయ్యారు. 2014 సంవత్సరం జులైలో 2014-15 కేంద్ర బడ్జెట్ సెషన్‌లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 500 కోట్లతో మంగళగిరిలో ఎయిమ్స్ సంస్థను స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ప్రకటించారు. ఫ్లైజ్4లో భాగంగా మిగతా 2లో...



# ఆయిల్ పామ్ అభివృద్ధికి చర్యలు

- మండలాల కేటాయింపులు, ఆయిల్ ఫెడ్ పరిశ్రమ నిర్మాణం
- పండ్ల సాగు ఆధారంగా క్లస్టర్ల ఏర్పాటు
- సూక్ష్మ సేద్యం వృద్ధితో పాటు యంత్ర పరికరాలు అందించాలి
- వైసీపీ అసమర్ధత వలన రైతులకు యంత్ర పరికరాలు అందలేదు
- వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచి తద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రామాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శనివారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ కమీషనర్ ఢిల్లీరావు, ఉద్యాన శాఖ డైరక్టర్ శ్రీనివాసులు, సూక్ష్మ సేద్యం విభాగ ప్రత్యేక అధికారి వెంకటేశ్వరులుతో మంత్రి అచ్చెన్నాయుడు మిగతా 2లో...



# దక్షిణ భారతదేశంలో మాస్టర్ ఆఫ్ లాలో డిగ్రీ పొందిన మొట్టమొదటి యువ న్యాయవాది లంకిశెట్టి సాయి ఫణి సంతోష్

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## ఆయిల్ పామ్ అభివృద్ధికి చర్యలు

సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందించేందుకు, పరిశ్రమలకు మండలాల కేటాయింపులకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయిల్ ఫెడ్ పరిధిలో ఏలూరు జిల్లాలో నూతన ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మణానికి డీ.పి.ఆర్ తక్షణమే రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో నూతన పరిశ్రమ నిర్మాణానికి వేగంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. గడిచిన తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్ల వ్యవధిలో వ్యవసాయ యంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.1226 కోట్లు ఖర్చు చేస్తే ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి అసమర్థ ప్రభుత్వంలో రూ.367 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ యంత్రపరికరాలు గడిచిన ఐదేళ్ల కాలంలో వినియోగం లేకపోవడంతో ఇప్పుడు కేటాయింపులు రూ.157కోట్లకు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలియచేశారు. అసమర్థ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందనడానికి ఇదే సాక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ యంత్రికరణకు చర్యలు వేగవంతం చేసి రైతులకు యంత్రపరికరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. యంత్ర పరికరాలకు కేటాయింపులు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్రంలో పండ్ల తోటల సాగు ఆధారంగా క్లస్టర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన ఉత్పత్తులను పండించే విధంగా, ఎగుమతులను వృద్ధి చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అందుకు తగిన కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఎయిమ్స్ సభ్యులుగా ఎంపీ బాలశౌరి

నాలుగు రాష్ట్రాలలో అనగా ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో ఎయిమ్స్ కేంద్రాలను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని మంగళగిరి లో 183 ఎకరాల సువిశాల విస్తీర్ణంను ఎయిమ్స్ నిర్మాణం కోసం ఎన్నుకున్నారు. 2015 అక్టోబర్ లో 1618 కోట్ల అంచనా వ్యయంతో ఎయిమ్స్ నిర్మాణానికి కేంద్ర కాబినెట్ ఆమోదం ముద్ర వేసింది. అప్పటి కేంద్ర వైద్య మంత్రి జెపి. నడ్డా, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 2017 సెప్టెంబర్ నెలలో పర్మినెంట్ క్యాంపస్ నిర్మాణ పనులను ప్రారంభించారు. 2018-19 లో విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ లోని తాత్కాలిక క్యాంపస్‌లో 50 మంది స్టూడెంట్స్ తో అకాడమీక్ సెషన్ ప్రారంభించారు. తరువాత పర్మినెంట్ క్యాంపస్ లో 125 మంది విద్యార్థులతో 2020-21 లో మొదటి బ్యాచ్ ఆరంభించారు.2019 మార్చి నెలలో అవుట్ పేషంట్ విభాగాన్ని,2021 జనవరిలో ఇన్ పేషంట్ విభాగాన్ని ఆరంభించి, చాలా తక్కువ ధరలకే అత్యంత ఆధునిక వైద్యం గుంటూరు, చుట్టు పక్కల జిల్లాల ప్రజలకు అందిస్తున్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక మైన మంగళగిరి ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీలో లోక్ సభ తరఫున సభ్యునిగా ఎంపి బాలశౌరి ఎన్నిక కావడం వలన గుంటూరు, కృష్ణాజిల్లాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు లభించే అవకాశం కలుగుతుంది. ఎయిమ్స్ సభ్యునిగా తన ఎంపిక పట్ల అమెరికా పర్యటనలో ఉన్నఎంపి బాలశౌరి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియచేశారు.

### స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలతో..

## దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ

అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్.. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటిం టికీ నీటి భద్రత, రైతు - వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి, ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు." అని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు





(మొదటిపేజీ తరువాయి)

నిర్మూలనకు గురించి ప్రస్తావించాం. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం, దేశంలో ఏపీ అగ్రభాగాన ఉంటాయి. జమిలి విధానంలో భాగంగా దేశంలో ఎన్నికలన్నీ ఒకసారి జరిగితే అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుంది. మూడు నెలలకు ఒకసారి దేశంలో ఎన్నికలు జరుగుతూ ఉంటే పాలకులు ఎన్నికల కోసమే పని చేయాల్సి ఉంటుంది.' అని అన్నారు. పీ4



విధానంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని బీపీఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు చొరవ తీసుకోవాలని కృష్ణారెడ్డికి సీఎం చంద్రబాబు సూచించగా ఆయన అంగీకరించారు. ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని పేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు పారిశ్రామిక వేత్తలు తోడ్పాటునందించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

ముందుగా గ్రామంలోని హెలిపాడ్ వద్ద గుడివాడ ఎమ్మెల్యే వెనిగం డ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు సీఎంకు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,, స్థానిక టిడిపి నాయకుల తో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు. తిరుగు ప్రయాణంలో సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే రాముతో ప్రత్యేకంగా మాట్లాడారు. పర్యటన ముగిసిన అనంతరం హెలికాప్టర్లో సీఎం చంద్రబాబు గన్నవరం పయనమయ్యారు. హెలికాప్టర్ ఎక్కే ముందు నియోజకవర్గ నాయకులను ఎమ్మెల్యే రాము సీఎం చంద్రబాబు పరిచయం చేశారు. సీఎం చంద్రబాబు పర్యటనలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటే శ్వరరావు,గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీని వాసరావు, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, వీరమాచనేని శివప్రసాద్, పురిటిపాటి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ జ్యోతి, వీరమాచనేని రత్నాకరరావు,చేకూరు జగన్మోహన్రావు,జనసేన నాయకులు తోట చిన్నారి, పలువురు కూటమి నాయకులు అధికార ప్రముఖులు పాల్గొన్నారు.

### దక్షిణ భారతదేశంలో మాస్టర్ ఆఫ్ లాలో

## డిగ్రీ పొందిన మొట్టమొదటి యువ న్యాయవాది లంకిశెట్టి సాయి ఫణి సంతోష్




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అమెరికాలో దక్షిణ భారతదేశం నుండి మాస్టర్ ఆఫ్‌లాలో డిగ్రీ పొందిన తొలి బారతీయుడు లంకిశెట్టి ప్రపంచ ప్రసిద్ధి పొందిన అమెరికా దేశంలో టెక్సాస్ రాష్ట్రం లో శనివారం మచిలీపట్నంకు చెందిన యువ న్యాయవాది లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ దక్షిణ భారతదేశం లో మాస్టర్ ఆఫ్ లా లో డిగ్రీ పొందిన మొట్ట మొదటి యువ న్యాయవాది గా తన పేరు నమోదు చేసుకున్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్య క్షులు లంకిశెట్టి బాలాజీ..15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజల కుమా రుడు సంతోష్ 2022 లో మచిలీపట్నం డీ ఎస్ ఆర్ లా కాలేజీ నుండి బి.ఎల్ డిగ్రీ పొంది మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యుడుగా పేరు నమోదు చేసు కున్నారు.. 2022-2024లో అమెరికా టెక్సాస్‌లో ఏ అండ్ ఎం యూనివర్సిటీ లో భారతదేశం నుండి 4 గురు ఎంపిక కాగా,దక్షణ భారతదేశం నుండి సంతోష్ ఎంపికయ్యారు.

శనివారం ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు సమక్షంలో జరిగిన స్నాతకో చవ కార్యక్రమం లో సంతోష్ కు ఎంఎల్ పట్టా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి లంకిశెట్టి దంపతులు.సాఫ్టువేర్ ఇంజనీర్ లంకిశెట్టి సందీప్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తన ఉన్నతమైన న్యాయ విద్యను సమాజం లో అణగారిన వర్గాల కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా లంకిశెట్టి ని మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి సిద్దినేని సాయిబాబు మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు అడపామురళి వన్నెంరెడ్డి శ్రీనివాస్ సీనియర్ న్యాయవాదులు తిక్కిశెట్టి ప్రసాద్ రావు సింగలూరిశాంతి ప్రసాద్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలి



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపి ఎం నాయకులు జెట్టి వెంకటేశ్వరావు అన్నారు మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో శనివారం సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల బిల్లులను తగులు పెట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు పెట్టమని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 6 నెలలు కూడా గడవక ముందే విద్యుత్ చార్జీలు పెంచి మోయలేని భారం ప్రజల పై మోపిందన్నారు. ఇప్పుడు అదనంగా వసూలు చేయడం నమ్మి ఓట్లు వేసిన ప్రజల్ని మోసం చేయడమే అన్నారు. ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ డ్యూటీ, సర్వీస్ చార్జీల పేరుతో ప్రజలు వాడుతున్న విద్యుత్ బిల్లు కంటే రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ కంభంపాడు గ్రామ శాఖా కార్యదర్శి రావుల రామకృష్ణ, నాగరాజు, కేశవులు, రామారావు, రావుల రాముడు, లక్ష్మణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు మాలల మహా గర్జనను విజయవంతం చేయండి

## మాల మహానాడు అధ్యక్షుడు దోవ



**అవనిగడ్డ. మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పులను నిరసిస్తూ భారత రాజ్యాంగ రిజర్వేషన్ల పరిరక్షణకై అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 15 న నిర్వహించ తలపెట్టిన హలో మాల, చలో గుంటూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు గోవా గోవర్ధన్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ దళిత సంఘాల నేతలతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన దోవా మాట్లాడుతూ. ఆదివారం ఉదయం 11 గంటలకు అవనిగడ్డ నుండి సుమారు 100 టాటా మ్యాజిక్ వాహనాలతో గుంటూరు సభకు తరలి వెళ్లేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని నిమ్న వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్ల మనుగడకు విఘాతమని వర్గీకరణకు మద్దతునిచ్చే రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు నిరంతర ఉద్యమ కార్యచరణ ప్రణాళికలు జరుగుతున్నాయని అన్నారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలు గత ఫరాభావాలను గుర్తించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జేఏసీ నేతలు లింగం అనిల్, మెరుగు రాణధీర్, గోరుముచ్చు రాకేష్, బొంతు ప్రకాష్, మద్దాల ధర్మారావు, దోవారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### హలో మాల చలో గుంటూరు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గం ఆదివారం 3 గంటలకు గుంటూరు నల్లపాడు గ్రౌండ్‌లో జరిగే సభకు తరలి రండి మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా జరిగే సభకు మైలవరం నియోజకవర్గం మాల జాతి బిడ్డలకు పిలుపునిస్తున్నాం ఈ సభకు రెడ్డిగూడెం మండల స్థాయి నుండి మైలవరం మండల స్థాయి నుండి జి కొండూర్ మండల స్థాయి నుండి ఇబ్రహీంపట్నం మండల స్థాయి నుండి గొల్లపూడి రూరల్ నుండి ప్రతి గ్రామస్థాయి నుండి గ్రామ మాల నాయకులు బాధ్యత తీసుకొని స్వచ్ఛందంగా రా కదిలి రా నువ్వు మాల వైతే రా మాల మహా గర్జన సభను విజయవంతం చేద్దాంమైలవరం నియోజకవర్గం మాల జాతి బిడ్డలకు అందరకు జై భీమ్ జై మాల జై జై మాల సభను విజయవంతం చేయాలని కోరుతూ దళిత జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బుర్రి ప్రతాప్ పిలుపునిచ్చారు. ఆసక్తిగల మాల సోదరులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9949338 339 9866804457.

# ప్రేమ లేని క్రైస్తవ్యం వ్యర్థము

## రైట్ రెవరెండ్ బిషప్ జోషువా డానియల్ చేగూడి

**కృత్తివెన్ను డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** క్రైస్తవులు ప్రేమ కలిగి ఉండాలని రైట్ రెవరెండ్ బిషప్ జోషువా డానియల్ చేగూడి పేర్కొన్నారు. మండలంలోని గరిశ పూడి పంచాయితీ దోమనగొంది గ్రామంలో అభిషక్తుని గాస్పల్ మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ రేవు ఇర్మియ ఆధ్వర్యంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోషువా డానియల్ దైవ సందేశాన్ని అందిస్తూ క్రైస్తవులకు దేవుని పట్ల భక్తిశ్రద్ధలతో పాటు మన పొరుగువారి యడల ప్రేమ కలిగి ఉండాలన్నారు. ఎంత ఆస్తి ఉన్నా సమాజంలో గౌరవప్రదమైన స్థితిలో ఉన్న ప్రేమ లేని వాడవైతే వ్యర్థుడవే అని దేవుని వాక్యం బోధిస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరు దేవుని బిడ్డలుగా జీవించాలి అంటే మన గ్రామంలో ఉన్న మన చుట్టుపక్కల ఉన్న వారిని ప్రేమిస్తూ ఆదరించి ఆదుకునే విధంగా ఉండాలని కోరారు. క్రైస్తవ్యం లోనే సేవా గుణం నిండి ఉందని ప్రతి ఒక్కరు పరోపకారం మరువకూడదన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని ప్రభువైన ఏసుక్రీస్తు ఆజ్ఞాపించారని క్రైస్తవులమైన మనం దేవుడు మనకు ఇచ్చిన ఆజ్ఞలను అనుసరిస్తూ నిజమైన క్రైస్తవులుగా జీవించాలని తెలిపారు. ఈ మధ్యకాలంలో క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని ప్రతి



ఒక్కరు ప్రార్థించి ధైర్యంగా ఉండాలన్నారు. హింసించే వారి కోసం ప్రార్థించాలని అప్పుడే మనం దేవుని వాక్యానికి విధేయులమైనట్లని తెలిపారు. వేడుకలలో కృత్తివెన్ను మండల జడ్పిటిసి సభ్యురాలు మైల రత్నకుమారి ప్రత్యేక గీతాలు ఆలపించారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అధిక సంఖ్యలో మండలంలోని పాస్టర్లు విశ్వాసులు గ్రామస్తులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# సెమీ క్రిస్మస్ వేడుకలలో విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** పట్టణం లోని పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డు, మాగల్లు గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో శుక్రవారం నాడు రాత్రి సంఘస్తులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, దైవ సేవకులు జీడిఎంఎం ప్రసాద్, కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఏపీ ప్రభుత్వ విప్ గా, శాసనసభ్యులుగా ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషదాయకం డిసెంబర్ నెల అంటేనే సంబరాలు ప్రారంభమవుతాయి దేవాది దేవుడు మానవ రూపంలో ఈ లోకానికి రావడం తనని తాను తగ్గించుకొని ఈ లోకాన్ని సృష్టించిన దేవుడు బంగారు భవనంలో జన్మించవచ్చు ఎంతో మంచి ప్రదేశం లో జన్మించవచ్చు కానీ ఒక పశువుల తొట్టెలో జన్మించడంలోనే అర్థం చేసుకోవచ్చు దేవుని తగ్గుదల ఎలా ఉన్నదని, క్రీస్తు రూపం ప్రేమ,దయ,సేవ అని వీటిని అనుసరించు వాడే క్రైస్తవుడని ఈ సందర్భంగా తెలియజేశారు. పరిశుద్ధాత్మ ద్వారా ఆయన జన్మించారని అది గ్రంథాలలో వ్రాయబడినదని, ఒక గ్రామం కాదు ఒక ప్రాంతం కాదు ఒక



రాష్ట్రం కాదు ఒక దేశం కాదు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో అన్ని భాషలు మాట్లాడే వారు అన్ని కులాలు, మతాలు,జాతుల వారు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు..




## టొయోటా కిర్లోస్కర్ మోటర్ నుంచి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్

**గుంటూరు మేజర్ న్యూస్ :** "సెడాన్ టు ది కోర్"గా రూపొం దించబడిన పూర్తి సరి కొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఆవిష్కరిం చింది. కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాధించడంలో తమ నిబద్ధతను పునరు ద్ఘాటిస్తూ, పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉంది. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్, ఇంటీరియర్‌లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటిలేని అధునాతనతను తెస్తుంది. ఇది 3200 ఆర్పీఎం వద్ద 221 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. ఎలక్ట్రానిక్‌గా ని యంత్రిత నిరంతర వేరియబుల్ ట్రాన్స్‌మిషన్ తో జత చేయబడిన ఈ వాహనం మృదువైన, డైనమిక్ డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుందని టొయో టా కిర్లోస్కర్ మోటర్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మసకాజు యోషిమురా పేర్కొన్నారు.

## తెలుగుదేశం సీనియర్ నాయకులు రామారావు మృతి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునగంటి రామారావు (63) శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం కొత్తూరు తాడేపల్లిలో వారి నివాసానికి విచ్చేసి రామారావు పార్థివ దేహాన్ని సందర్శించి, తెలుగుదేశం జెండాను కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామారావు మృతి పార్టీకి తీరని లోటని వ్యాఖ్యానించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత శీలం బ్రహ్మయ్యకి పితృవియోగం

### నివాళులర్పించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మైలవరం మండల శాఖ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్యకి పితృవియోగం కలిగింది. శీలం బ్రహ్మయ్య తండ్రి శీలం ఆంజనేయులు (67) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మైలవరం మండలం కొత్తచంద్రగూడెం గ్రామంలో వారి నివాసానికి విచ్చేసి శీలం ఆంజనేయులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంజనేయులు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. శీలం బ్రహ్మయ్య ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా నీటి సంఘం ఎన్నికలు



**కృత్తివెన్ను డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలో నీటి సంఘాల ఎన్నికలు కోలాహలంగా జరిగాయి. శనివారం మండల వ్యాప్తంగా ఉన్న 9 నీటి సంఘాలకు కృత్తివెన్ను, కొమాళ్ళపూడి, నీలిపూడి, చిన్న పాంద్రాక, గరిశపూడి, చందాల, మునిపెడ, లక్ష్మీపురం గ్రామాలలో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు తెలిపారు. పెందూరు నీటి సంఘం ఎన్నిక వాయిదా పడినట్లు పేర్కొన్నారు. అధ్యక్షులు ఉపాధ్యక్షుడితోపాటు సభ్యులను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికైన వారికి నియమాక పత్రాలు అందించారు. చిన్న పాంద్రాక నీటి సంఘం అధ్యక్షులుగా పడవల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సుధా బత్తుల మహాలక్ష్మి, మునిపెడ అధ్యక్షులుగా తోట విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా గౌరిశెట్టి సుబ్బారావు, నీలిపూడి అధ్యక్షులుగా పాశం మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జెన్యావుల శ్రీనివాసరావు, కొమాళ్ళపూడి అధ్యక్షులుగా కొనసాని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వలవల వెంకట రామాంజనేయులు, కృత్తివెన్ను అధ్యక్షులుగా నెక్కంటి విజయ భాస్కరరావు, ఉపాధ్యక్షులుగా కొప్పాడ శ్రీరామ్ మూర్తి, గరిశపూడి అధ్యక్షులుగా బొర్రా ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా పోతాబత్తుల గోపాలకృష్ణ, చందాల అధ్యక్షులుగా యాళ్ల రాజబాబు, ఉపాధ్యక్షులుగా సంకా వీర వెంకట సత్యనారాయణ, లక్ష్మీపురం అధ్యక్షులుగా బొడ్డు ఏసుబాబు, ఉపాధ్యక్షులుగా కొప్పర్తి నాగేశ్వరరావు లను ఎన్నుకున్నారు. వీరిలో జనసేన టిడిపి పార్టీలకు సంబంధించిన నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒడుకు తులసిరావు జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల నీటి, చెరువు సంఘాలు ఏకగ్రీవం



**కంచికచర్ల డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలోని ఆరు సంఘాలను తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. కంచికచర్ల సంఘానికి ప్రెసిడెంట్ అంచా శ్రీనివాసరావు,వైస్ ప్రెసిడెంట్ గా గూడవల్లి శ్రీనివాసరావు, బత్తినపాడు సంఘానికి ప్రెసిడెంట్ నన్నపనేని లక్ష్మీ,వైస్ ప్రెసిడెంట్ గా గొర్రిముచు జోజి,గని అత్కూరు సంఘానికి ప్రెసిడెంట్ యరమస శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్గా బండారుపల్లి కోటేశ్వరరావు,గండేపల్లి ప్రెసిడెంట్ షేక్.సైదా మియా, వైస్ ప్రెసిడెంట్ దగ్గుబాటి మధు,గొట్టుముక్కల ప్రెసిడెంట్ గోగినేని కాళేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్గా గోనేపల్లి పెదనాగేశ్వరరావు,మొగులూరు సంఘం ప్రెసిడెంట్ కూసు మౌల్లేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా నసరత్ పాషా,కంచికచర్ల చెరువు సంఘం అధ్యక్షులుగా కనగాల నరేంద్ర,ఉప అధ్యక్షులు జూలూరి శ్రీనివాసరావు, గొట్టుముక్కల చెరువు సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ వెంకటేశ్వరరావు, ఉప ఉపాధ్యక్షులుగా గోగినేని కోటి రామయ్య,పరిటాల చెరువు సంఘం అధ్యక్షులుగా గణపనేని సాంబశివరావు,ఉపాధ్యక్షులుగా మంగళగిరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని సభ్యురాలు తంగిరాల సౌమ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు అభినందించారు. ఎన్నికైన వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామక పత్రాలు అందజేశారు.

## బంటుమిల్లి సాగునీటి సంఘం అధ్యక్షులుగా బడుగు వెంకటేశ్వరరావు ఎన్నిక



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి సాగు నీటి సంఘం అధ్యక్షులుగా బడుగు వెంకటేశ్వర రావును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో బడుగు వెంకటేశ్వరరావు నాగేశ్వరావు పేట ఎంపీటీసీ సభ్యునిగా, పీసీ వైస్ చైర్మన్ గా పదవులు చేశారు. ఈ సందర్భంగా నియోజవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు అంగర రంగనాథ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి రత్నకుమార్, నజీర్, సన్నాల ప్రసాద్,నూర్, రాజుల పాటి, మధుసూదన్ రావుసుజ్ఞానం నాగేశ్వరావు (భాషు) కొనపరెడ్డి వీరబాబు తదితరులు అభినందనలు తెలిపారు.



## గరిశపూడి నీటి సంఘం అధ్యక్షుడిగా బోర్ర ఏడుకొండలు

**కృత్తివెన్ను డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గరిశపూడి నీటి సంఘం అధ్యక్షుడిగా నిడమర్రు పంచాయతీ గౌడు పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బోర్ర ఏడుకొండలు, ఉపాధ్యక్షుడిగా పోతాబత్తుల గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, తెలుగుదేశం నాయకులు బస్వాని బంగారు రాజు, రామాను ఏడుకొండలు, బస్వాని అశోక్, నాగిడి నాగార్జున, సురగాని బ్రహ్మం, జల్ల దానయ్య, ఎలికట్ల బాలకృష్ణ, బోర్ర సత్యనారాయణ, నడకుదుటి వెంకట రెడ్డి, దాసరి బాల యేసు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అభినందించారు. బోర్ర ఏడుకొండలు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు అందుబాటులో ఉండి నీటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలో నీటి సంఘ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రత్తయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పులివాగు సప్లయ్ ఛానెల్ అధ్యక్షురాలుగా భోజెడ్ల శిరీష




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు పులివాగు సప్లయ్ ఛానెల్ అధ్యక్షురాలుగా ఆత్కూరు గ్రామానికి భోజెడ్ల శిరీష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్ఫూర్తితో రైతులకు సేవలు అందిస్తానని, సాగునీరు సకాలంలో సరఫరా చేసేందుకు కృషి చేస్తానని శిరీష పేర్కొన్నారు. ఉపాధ్యక్షునిగా జి.కొండూరు శివారు కొత్తూరు గ్రామానికి చెందిన బాదినేని సీతారామరాజు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జి.కొండూరు పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు వ్యవహరించారు. ప్రాదేశిక సభ్యులుగా కోసూరి శ్రీహరి, షేక్ బాబు, కాటంనేని పాపారావు, బొర్రా శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. నీటిసంఘం నూతన పాలకవర్గాన్ని టీడీపీ నాయకులు వుయ్యూరు నరసింహారావు, పజ్జూరు రవికుమార్,ఈమని మురళి, పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), పటాపంచల నరసింహారావు, బెజవాడ గణపతి రావు, తదితరులు అభినందించారు.

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో బాలకృష్ణ



**నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్:** వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాల కృష్ణ పరిశీలించారు. శనివారం జరిగిన వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్ఎస్పి మేజర్ ఇరిగేషన్ కు సంబందించిన ముప్పాళ, తుర్లపాడు, లచ్చపాలెం, మునగచెర్ల, కే కంద్రిక పోలింగ్ స్టేషన్స్ ను పరశీలించియున్నారు. నందిగామ డివిజన్ పరిధిలో మొత్తం 75 వాటర్ యూజర్స్ అసోసియేషన్ కు సంబందించి ఎలక్షన్స్ ప్రక్రియ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నందిగామ, చందర్లపాడు తహసీల్దార్లు పాల్గొన్నారు.



## కాకులపాడు ఛానల్ సాగునీటి సంఘం అధ్యక్షునిగా నల్లిబోయిన గోపాలకృష్ణ ఎన్నిక

**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం కాకులపాడు ఛానల్ నీటి సంఘం ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసర్ భట్టు సురేష్ కుమార్ పర్యవేక్షణలో ఉత్కంఠ భరితంగా జరిగాయి. నల్లిబోయిన గోపాలకృష్ణ అధ్యక్షునిగా, ఉపాధ్యక్షులుగా అట్లూరి సత్యనారాయణ స్వామి (సత్యం బాబు) సభ్యులుగా మేడికొండ లోకేశ్వరరావు, కొత్తపల్లి రామకృష్ణ, కొండపావులూరి ఉదయలక్ష్మి, పడకల చంద్రశేఖర రావు, జూపూడి బాలకృష్ణమూర్తి, ముప్పాళ్ళ శంకర్రావు, నెక్కంటి రాంబాబు తదితరులు ఎన్నికయ్యారు. వర్క్ కమిటీ డైరెక్టర్లుగా, మేడికొండ లోకేశ్వరరావు, కొత్తపల్లి రామకృష్ణ, కొండపావులూరు ఉదయలక్ష్మి, ముప్పాళ్ళ శంకర్రావు తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మున్నంగి శేషగిరిరావు, మేడికొండ సూర్యప్రకాశరావు, జాస్తి భూపతిరావు, దొప్పలపూడి బాబు, నర్రా విజయభాస్కర్ రావు, లింగం నవీన్, చెన్నుబోయిన బీరయ్య, లావు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## దండిగానపూడి సెగ్మెంట్ నీటి సంఘం ఎన్నికలు



**నందివాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలుకొండ గ్రామంలో దండిగానపూడి సెగ్మెంట్ నీటి సంఘం ఎన్నికలు ఇఓపిఆర్డి ఎస్.కె.అమీర్ భాష శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో బొమ్మన బోయిన ఏసుబాబును అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా బత్రాజు సీతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఇఓపిఆర్డి తెలిపారు. ఈ ఎన్నికలు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రశాంతంగా నిర్వహించామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ



సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి, గ్రామ సచివాలయ సెక్రెటరీ విమల కుమారి, వీఆర్వో శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ఉప్పల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బొర్రా సత్యనారాయణ,మాజీ సర్పంచ్ బోయిన నాగ శ్రీనివాసరావు, దండిగన పూడి టిడిపి పార్టీ నాయకులు, పొనుకుమాడు టిడిపి నాయకులు,శంకరపాడు టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## రాటకొండ చంద్రశేఖర్ కు పలువురి అభినందనలు



**నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్:** సాగునీటి సంఘం డబ్ల్యు యు ఏ-24 అధ్యక్షులుగా నందిగామ మండలం హనుమంతుపాలెం గ్రామానికి చెందిన రాటకొండ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా అదే గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీనివాసరావు, సాగునీటి సంఘం సభ్యులు తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కు పలువురు టిడిపి శ్రేణులు, మిత్రబృందం శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సాగునీటి సంఘం సభ్యులుతో కలిసి ప్రభుత్వ విప్ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి కృతజ్ఞతలు తెలిపారు.



## పమిడిముక్కలలో సాగునీటి సంఘాల ఏకగ్రీవం



**పామర్రు డిసెంబర్ 14 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలంలోని ఎనిమిది సాగునీటి వినియోగదారుల సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని తాసిల్దార్ కె.నవీన్ కుమార్ తెలిపారు. ఎన్నికల్లో ఆయా సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. పెనుమత్స సంఘానికి అధ్యక్షునిగా సూరపనేని రాధాకృష్ణ రావు, ఉపాధ్యక్షునిగా పొట్లూరి బ్రహ్మేశ్వరరావు, పమిడిముక్కల సంఘానికి అధ్యక్షునిగా నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడిగా కర్మికొండ వెంకటేశ్వరరావు, కపిలేశ్వరపురం సంఘానికి అధ్యక్షులుగా కొల్లిపర వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా మైనం కోటేశ్వరరావు, గురజాడ సంఘానికి అధ్యక్షునిగా తాతినేని రామచంద్రరావు, ఉపాధ్యక్షులుగా బడా కరణంబేగ్, హనుమంతపురం సంఘానికి అధ్యక్షునిగా నందమూరి శివప్రసాద్, ఉపాధ్యక్షుడిగా చోడిశెట్టి పవన్ కుమార్, మేడూరు సంఘానికి అధ్యక్షునిగా మైనేని పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షునిగా యలమంచి శ్రీరంగం, చోరగుడి సంఘానికి అధ్యక్షునిగా తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా దాకినేని వెంకట మోహన రావు, ఐలూరు సంఘానికి అధ్యక్షులుగా కడియాల వెంకటరామ్, ఉపాధ్యక్షులుగా కొండిబోయిన గురవయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తాసిల్దార్ నవీన్ కుమార్ తెలిపారు ఈ మేరకు వారికి నియామక పత్రాలు అందించినట్లు చెప్పారు.

## నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ఘంటసాలలో ఏకగ్రీవం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల మండల పరిధిలోని ఆరు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిసినట్లు తహసీల్దార్ బి. విజయ ప్రసాద్ తెలిపారు. ఘంటసాల జడ్పీ హైస్కూల్లో జరిగిన 188 ఘంటసాల నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో ఎన్నికల అధికారి ఎండీ మోమిన్, సహాయాధికారి టి.జయలక్ష్మిల ఆధ్వర్యంలో అధ్యక్షునిగా అయినపూడి భాను ప్రకాష్, ఉపాధ్యక్షునిగా పర్వతనేని రామకృష్ణ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ, టీడీపీ నేతలు బండి పరాత్పరరావు, వేమూరి సాయి వెంకట రమణ, గొర్రెపాటి వెంకట నరసింహారావు, వేమూరి రమేష్, యార్లగడ్డ వీరభద్రరావు, టెంట్ బాషా, ఇతర నేతలు, కార్యకర్తలు అభినందించి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. 158 చిట్టూరు నీటి సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఆవుల ధర్మ వెంకట నరసయ్య, గోగినేని కోటేశ్వరరావు, 159 లంకపల్లి సంఘానికి పరిశే చలపతి అధ్యక్షునిగా, బోనం చినబాలరాజు ఉపాధ్యక్షునిగా ఎన్నుకోగా, 187 శ్రీకాకుళం నీటి సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సుగ్గన రాంబాబు, కోడి రాధాకృష్ణ, 189 పాపవినాశనం సంఘానికి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా బోయిన నాగేంద్రరావు, రాజులపాటి నాగమల్లేశ్వరరావు, 190 చిట్టూర్పు సంఘానికి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా దాసరి సతీష్ బాబు, వాసన దుర్గా ప్రసాద్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయా సంఘాల్లో ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, ఎంపిడివో డి.సుబ్బారావు, మండల పరిషత్ ఏవో కేజే శ్రీనివాస చంద్, మండల వ్యవసాయ శాఖాధికారి కె.మురలీకృష్ణ, ఎంఈవో 2 ఎండీ మోమిన్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సుగుణ కుమారిలు వ్యవహరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన వివిధ పార్టీల నేతలకు, రైతులకు, అధికారులకు, సిబ్బందికి తహసీల్దార్ కృతజ్ఞతలు తెలియజేశారు.





## నియోజకవర్గంలో ఎకగ్రీవాల దిశగా సాగునీటి సంఘాల ఎన్నికలు



**నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా శనివారం జరుగుతున్న సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే వైసిపీ పార్టీ సాగునీటి సంఘాల ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో నందిగామ డివిజన్లో నీటి సంఘాల ఎన్నికలు ఎకగ్రీవాల దిశగా ముందుకు సాగుతున్నాయి.డివిజన్ లోని నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు, మునేరు ప్రాజెక్టు కాలువల పరిధిలో ఎన్నికలు జరుగుతున్నాయి. రెండు నియో జకవర్గాల పరిధిలో 75 నీటి సంఘాలు, 758 టీసి లు ఉన్నాయి. వాటిలో వీరులపాడు మండలంలో 15, జగ్గయ్యపేట మండలం లో 14, పెనుగంచిప్రోలు మండలంలో 11, కంచికచర్ల, వత్సవాయి, నందిగామ మండలాల్లో 9, చందర్ల పాడు మండలం లో 8 చొప్పున నీటి సంఘాలు ఉన్నాయి.నీటి సంఘాల ఎన్ని కలు ఎకగ్రీవాల కోసం కూటమి నేతలతో గ్రామాల వారీగా కసరత్తు నిర్వహించి సంఘాలకు అధ్యక్షులను ఎంపిక చేశారు. శనివారం జరుగుతున్న ఎన్నికలు లాంఛనప్రాయం. నీటి సంఘాల అధ్యక్షులు ఎన్నిక అనంతరం జరగనున్న నందిగామ డివిజన్ లోని ఏటూరు కంచల మేజర్ డిసి కమిటీలకు చైర్మన్ లను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఖరారు చేశారు. నియోజకవర్గంలో శనివారం నాడు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఎకగ్రీవంగా జరిగాయి. నందిగామ మండల పరిధిలో 9 సంఘాలు, చందర్లపాడు మండల పరిధిలో 8 నీటీ సంఘాలకు ఎన్నికలు ఎకగ్రీవం గా జరిగాయి. ఇక నందిగామ డిసి కమిటీ చైర్మన్ గా రాటకోండ చంద్రశేఖర్, చందర్లపాడు మండల పరిధిలో డిసి చైర్మన్ గా కోట వీరబాబు ఎన్నిక కూడా లాంచనప్రాయమే కానుంది.ఎన్నికలు ఎకగ్రీవాల కోసం కూటమి నేతలతో ముందుగానే ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చర్చించారు. అందరి సహకారం తో శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలు ఎకగ్రీవమైయ్యాయి.



## రైతులకు మేలు చేసేలా నీటి సంఘాలు పనిచేయాలి







**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నీటి సంఘాల పరిధిలోని రైతులందరికీ మేలు జరిగేలా నూతన కమిటీ ప్రతినిధులు కృషి చేయాలని శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అశ్వరావు పాలెం నీటి సంఘం నూతన అధ్యక్షుడు దాసినేని శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడు రేపల్లె వెంకటేశ్వరరావు (చిన్న అంకమ్మరావు) లను బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ యువ నాయకుడు మండలి వెంకటరామ్ లు సత్కరించి అభినందించారు. తమను ప్రోత్సహించి ముందుకు నడిపిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ యువ నాయకులు వెంకట్రాం లను అధ్యక్ష ఉపాధ్యక్షులు అయిన శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించి ధన్యవాదములు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి సరఫరా జరిగేలా నిరంతర పర్యవేక్షణలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. వేకనూరు గ్రామంలో అధ్యక్షులు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన భోగాది రాజా నామన పద్మనాభం లను సర్పంచ్ తుంగల లక్ష్మి ఉప సర్పంచ్ తుంగల మురళీ కృష్ణ, గుడివాడ నరహరి, తుంగల నరేష్ కూటమి నేతలు శాలువా లు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అశ్వారావు పాలెంలో నూతనంగా ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షుడు దాసినేని శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు లను గ్రామ సర్పంచ్ విద్యానికేతన్ విద్యాసంస్థల డైరెక్టర్ లంకమ్మ ప్రసాద్ దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాలలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు, విశ్వనాధుని మురళి, సంఘాల నూతన సభ్యులు తోట సురేష్, బచ్చు రఘునాథ సనకా వేణు, తోట రాంప్రసాద్, బోగాది శ్రీను, గాజుల శ్రీను, గాజుల శివరామకృష్ణ,మాదివాడ బాబురావు పెద్ద ఎత్తున కూటమి నేతలు పాల్గొన్నారు.

## కూటమి ఐక్యత వల్లే ఏకగ్రీవ ఎన్నిక

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నీటి సంఘాల ఏకగ్రీవం కూటమి ఐక్యతకు నిదర్శనం అని టీడీపీ నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డ మండలం మోదుమూడిలో సాగునీటి సంఘం ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షునిగా బచ్చు రఘునాథ ప్రసాద్, ఉపాధ్యక్షునిగా గాజుల వెంకట నాగమల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీనివాసరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. మండలి వెంకట్రామ్, కనపర్తి శ్రీనివాసరావులను నూతన సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, సభ్యులు బచ్చు మల్లికార్జునరావు, బచ్చు హను మాన్, బచ్చు వెంకట రామారావు, తోట సురేష్, చక్రధర్, బచ్చు దినేష్, జొన్న కూటి ఉదయ్ భాస్కర్, బచ్చు నాగమల్లేశ్వరరావు, బచ్చు రంగనాథ్, మత్తి రం గారావు, సనకా వేణు, బచ్చులో, బచ్చు మురలీకృష్ణ, తోట రాంప్రసాద్ పాల్గొన్నారు.

## మండలంలో మూడు నీటి సంఘాలు కూటమికే ఏకగ్రీవం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలో మూడు నీటి సంఘాలు ఉండగా మూడు కూటమి కే ఏకగ్రీవ మయ్యాయి. అశ్వరావుపాలెం నీటి సంఘానికి అధ్యక్షుడిగా టిడిపి నుంచి దాసినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జనసేన నుంచి రేపల్లె వెంకటేశ్వరరావు, వేకనూరు అధ్యక్షులుగా భోగాది రాజకుమార్ టిడిపి, ఉపాధ్యక్షులుగా నామన పద్మనాభం జనసేన, మోదుమూడి నీటి సంఘం అధ్యక్షుడిగా బచ్చు రఘునాథ ప్రసాద్ టిడిపి, ఉపాధ్యక్షులుగా గాజుల వెంకట నాగమల్లేశ్వరరావు జనసేన లు ఏకగ్రీవం కావడంతో వీరితో పాటు ఒక్కొక్క నీటి సంఘానికి మరో 10 మంది సభ్యులను గా ఎన్నుకున్నారు. అశ్వరావు పాలెం నీటి సంఘానికి ఎన్నికల అధికారిగా ఎంఈఓ 2 అన్నపురెడ్డి పిచ్చయ్య నీటి సంఘాల ఎన్నికల అధికారినిగా ఈవో పి ఆర్ డి అరుణ కుమారి, వేకనూరు నీటి సంఘాల ఎన్నికల అధికారిగా మండల వ్యవసాయ అధికారిణి శౌరమ్మ వ్యవహరించారు. ఏ విధమైన వివాదాలు, గొడవలు లేకుండా నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



## మన్నా చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పామర్రు డిసెంబర్ 14 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పామర్రు శివారు చాట్లవానిపురంలో ని మన్నా చర్చ ఆవరణలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు వల్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ బోధనలు గూర్చి సంఘస్తులకు వివరించారు. అలాగే పాస్టర్లను, కుమార్ రాజాను మన్నా చర్చి నిర్వాహకులు ఈ సందర్భంగా సత్కరించారు. సెమీ క్రిస్మస్ ను పురస్కరించుకొని అతిధులకు బహుమతులను అందజేశారు.

## న్యాయసేవాధికార సంస్థ భవనంలో జాతీయ లోక్ అదాలత్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ సేవాధికార సంస్థ భవనంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు ఈ సందర్భంగా రాజీ కుదిరిన కక్షిదారునికి 10 లక్షల 10వేల రూపాయలు అవార్డును జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక అందజేశారు.

## లోక్ అదాలత్‌లో 45 కేసుల పరిష్కారం



**కంచికచర్ల డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ స్టేషన్ కి సంబంధించి 45 కేసులకు జరిమానాలు విధించి కేసులు కొట్టి వేయడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ అశ్రఫున్నిసా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన, గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న 45 కేసులు నందిగామ కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్ లో హాజరు పరచగా జరిమానా విధించి కొట్టివేయటం జరిగిందని వివరించారు. 45 కేసులకు గాను 243550 రూపాయల నగదు జరిమానా ప్రభుత్వానికి చెల్లించడం జరిగిందని తెలిపారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఎస్టీ సెల్ నాయకులు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డినీ ఇటీవలఏ కొండూరు మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ నాయకులు మూడు రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని పార్టీకి కట్టుబడి ఉంటానన్నారు.

## ఛలో గుంటూరుకు తరలి రండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ, క్రిమిలెయర్ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా 15న గుంటూరులో జరిగే సభకు తరలి రావాలని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కర్రా సునీల్ కుమార్, డా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి విజయ్ లు పిలుపునిచ్చారు. అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు నల్లపాడులో జరిగే మాల మహగర్జనకు జిల్లా నలుమూలల నుండి మాల సామాజిక వర్గానికి చెందిన వారు తరలి రావాలని కోరుతున్నారు.

# మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబాన్ని పరామర్శించిన కొలుసు పార్థసారథి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ధాన్యం సేకరణ సక్రమంగా జరగడంలేదని, రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధర్నా పూర్తిగా విఫలమైందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం ఆయన మచిలీపట్నంలో మాట్లాడుతూ ప్రజల సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పనుల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ధర్నాలని కాలయాపన చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో పాలన మొత్తం దోపిడీమయం చేసి రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని, అప్పుడు ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ఇప్పుడు రైతులకు అన్యాయం జరిగిపోతుందని ధర్నాలు చేపట్టటం విడ్డూరంగా ఉందన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గత ప్రభుత్వం హయాంలో విధంగా కాకుండా మిల్లులకు ధాన్యం చేరిన 48 గంటల్లోనే వారి ఖాతాలకు నగదు జమ చేస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం రేషన్ బియ్యాన్ని దోచుకుని పత్తా లేకుండా పారిపోయారని, ఆనేక మంది ఆ పార్టీకి చెందిన నాయుకులు అవనీతి, అరాచకాలకు అంతే లేకుండా పోయిందని,అలాంటివారు కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించటం విడ్డూరంగా ఉందని మంత్రి దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ ఆరు నెలలు గత పాలకులు చేసిన తప్పిదాలను సరిదిద్దుకుంటూ ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నామని మంత్రి పార్థ సారధి తెలిపేరు.గత ప్రభుత్వంలోని తప్పు జరిగిందని,ఇప్పటికీ పార్టీ నాయకత్వంలో మార్పు రానందున,ఆ పార్టీకి చెందిన నాయుకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బయటకు వస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తామని మంత్రి తెలిపారు.

### మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబానికి పరామర్శ

రాష్ట్ర గనులు శాఖ మంత్రి కొల్లు.రవీంద్ర కుటుంబ సభ్యులను మంత్రి పార్థ సారధి పరామర్శించారు.ఇటీవల ఆయన సోదరుడు వెంకట రమణ మరణించారు.వెంకట రమణ చిత్ర పటానికి పూల మాల వేసి మంత్రి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆర్.కృష్ణ యాదవ్,ఇతర నాయుకులు పాల్గొన్నారు.

## మంత్రి రవీంద్రని పరామర్శించిన ఇన్‌ఛార్జ్ మంత్రి సుభాష్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కృష్ణాజిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. మంత్రి రవీంద్ర సోదరుడు వెంకట రమణ గత మూడు రోజుల క్రితం మృతి చెందగా ఇన్ ఛార్జ్ మంత్రి సుభాష్ పరామర్శించి వెంకట రమణ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. వెంకట రమణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం 8 గంటల సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రారంభం అయ్యాయి. ప్రాదేశిక సభ్యుల ఎన్నికకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్సై

### పోలింగ్ కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై అర్జున్

అర్జున్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 9 గంటల నుంచి ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించారు. ఆ తర్వాత వారికి నీటి వినియోగానికి సంబంధించి స్థానిక పరిస్థితులపై చర్చించారు. 9.45 నుంచి 10.15 గంటల వరకు పోటీదారుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. వాటి పరిశీలన తర్వాత అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించారు. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన చేస్తారన్నారు. 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకునేందుకు ప్రత్యేక యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది. ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేందుకు బందోబస్తు కల్పించి, నిరంతరం పర్యవేక్షించిన ఎస్సై అర్జున్, స్టేషన్ సిబ్బందిని ఎన్నికలలో పాల్గొన్న సభ్యులతో పాటు, స్థానిక ప్రజలు అభినందించారు.

# తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు





### మృతి చెందిన ఆలీ కుటుంబానికి పది లక్షల రూపాయలు చెక్కు అందజేత

**పామర్రు డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం అలినఖిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మీర్జా మహమ్మద్ అలీ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన పది లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కష్టపడి పని చేసిన ఆలీ సేవలను చంద్రబాబు నాయుడు గుర్తించి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి ఎల్లప్పుడూ ఎక్కడ సమావేశం జరిగిన పసుపు చొక్కాతో ప్రత్యక్షమయ్యే ఆలీ అంటే ఈ జిల్లాలోనే గాక రాష్ట్రంలో కూడా తెలియని వారు ఉండరని పేర్కొన్నారు. అటువంటి కార్యకర్త భృతి పట్ల సంతాపంవ్యక్తం చేస్తూ ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు 10లక్షల రూపాయల చెక్కు ను పంపించడం పట్ల ఎమ్మెల్యే కుమార్ రాజా కృతజ్ఞతలు తెలిపారు. ఆ కుటుంబానికి తమ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని ఎటువంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని ఈ సందర్భంగా కుమార్ రాజా ఆలీ కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు సుబ్రహ్మణ్యేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలీ సతీమణికి ఎమ్మెల్యే కుమార్ రాజా, కొనకళ్ళ బుల్లయ్య లు పది లక్షల చెక్కును అందజేశారు.

# రేపటి నుండి ధనుర్మాసం ప్రారంభం




అవనిగడ్డ, మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందడి ముగిసింది. మార్గశిర మాసం మొదలైంది. డిసెంబర్ 17 సోమవారం నుండి వైష్ణవులకు అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసం మొదలవుతుంది. సూర్యుడు ఏ రాశిలో ప్రవేశిస్తే ఆ రాశిలో సంక్రమణం అంటారు. మేషం నుంచి మీనం వరకూ ఒక్కో రాశిలో నెల రోజుల పాటూ సంచరిస్తాడు ఆదిత్యుడు. కర్కాటక సంక్రాంతి, మకర సంక్రాంతి ఈ కోవకే చెందుతాయి. నెల రోజులకు ఓ రాశిలోకి మారే సూర్యుడు ధనస్సు లోకి ప్రవేశించిన రోజునే ధనుస్సంక్రాంతి అని అంటారు. ఈ రోజు నుంచే ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఏడాది డిసెంబరు 16 సోమవారం నుంచి ధనుర్మాసం మొదలవుతుంది. జనవరి 14 న సూర్య భగవానుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు.. ఆ రోజే మకర సంక్రాంతి.సూర్య భగవానుడు ధనస్సు రాశిలో సంచరించే ఈ నెల రోజులు అత్యంత విశిష్టమైనదిగా భావిస్తారు. సాధారణంగా తెలుగువారు చాంద్రమానాన్ని అనుసరిస్తారు కానీ సౌరమానాన్ని అనుసరించి కూడా కొన్ని పండుగలు జరుపుకుంటారు. ధనుర్మాసం ఈ కోవకే చెందుతుంది. డిసెంబరు 16న ప్రారంభమైన ధనుర్మాసం జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో పరిసమాప్తం అవుతుంది. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్థనకు అనువైన నెల అని అర్థం. ఈ నెల రోజులు దేశంలో 108 ప్రముఖ వైష్ణవ క్షేత్రాల్లో శ్రీ మహావిష్ణువుకి ప్రత్యేక ఆరాధనలు జరుగుతాయి. ఆండాళ్ పూజలు, తిరుప్పావై పఠనం, గోదాకళ్యాణం ఈ సందడంతా ధనుర్మాసంలోనే. వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాసం నెల రోజులూ సుప్రభాతం బదులు తిరుప్పావై పఠిస్తారు. సహస్రనామార్చనలో తులసీదళాలకు బదులు బిల్వపత్రాలు వినియోగిస్తారు. ధనుర్మాసంలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుంది..ఇంట్లో ఉండే నెగెటివ్ ఎనర్జీ తొలగిపోతుంది. ఈ నెలరోజులు విష్ణువును పూజించి చక్కెర పొంగలి, పులగం, దధ్యోజనం నివేదిస్తారు.మండల పరిధిలోని వేకనూరు సంతాన వెంకటేశ్వర స్వామి ఆలయం పులిగడ్డ వెంకటేశ్వర స్వామి ఆలయం, అవనిగడ్డ లోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు గీతా మందిరం లోని వేణుగోపాలస్వామిని విశేషంగా అలంకరించి పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు గీతా మందిరంలో విశేష పూజలతో పాటు ప్రతిరోజు తిరుప్పావై ప్రవచనాలు చెప్పడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వై శ్రీనివాసరావు తెలిపారు.నెల రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమాలు, తిరుపవై ప్రవచనాల లో భక్తులు పాల్గొని స్వామి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన బొర్రా గోపీమూర్తి




విజయవాడ డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బొర్రా గోపీమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీ భవన ప్రాంగణంలో శనివారం జరిగిన కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం బొర్రా గోపీమూర్తికి మండలి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపి, శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు, నూతన ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు, అసెంబ్లీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు

**73 లక్షలకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు**

**క్యాడర్, నాయకులకు సీఎం చంద్రబాబు అభినందనలు**

**టాప్ - 5లో రాజంపేట, నెల్లూరు సిటీ, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు**

**నూతన సభ్యత్వాలకు తోడు పెద్ద సంఖ్యలో యువత, మహిళల మెంబర్ షిప్**

**క్యాడర్ వెల్ఫేర్‌తో పాటు పొలిటికల్, ఎకనమిక్ ఎంపవర్మెంట్ కోసం ప్రణాళికలు**

**టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు**

విజయవాడ డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా.... నేటికి 73 లక్షలకు చేరింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది. సభ్యత్వ నమోదు అంశాలను ఆ విభాగ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. నేటికి దాదాపు 73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా..ఇందులో 85 వేల మంది తెలంగాణ రాష్ట్రం నుంచి పొందారు. ఇప్పటి వరకు జరిగిన నమోదులో 54 శాతం మంది కొత్త వారు సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదులో 1.18 లక్షలతో రాజంపేట మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు సిటీలో 1.06 లక్షలు, కుప్పంలో 1.04 లక్షలు, పాలకొల్లులో 1.02 లక్షలు, మంగళగిరిలో 90 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ కార్యక్రమంపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ కార్యక్రమంతో పార్టీ బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని సీఎం అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగు దేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలని చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. స్కిల్ డవలెప్మెంట్, అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో అందించడం ద్వారా ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సీఎం అన్నారు. కేవలం వెల్ఫేర్ మాత్రమే కాకుండా కార్యకర్తల తలసరి ఆదాయం పెంపుకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. కష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్దతిలో పదవులు ఇవ్వడంతో పాటు...ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందన్నారు. అనంతరం పార్టీకి చెందిన ఇతర విభాగాల పని తీరుపైనా చంద్రబాబు సమీక్షించారు.

### ముగ్గురు మంత్రులకు పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కార బాధ్యత

గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నీరు చెట్టు, నరేగా బిల్లులను నిలిపివేసిందని, ఇప్పటికే కొంత మేర బిల్లులు ఇచ్చామని.... మిగిలిన మొత్తం కూడా త్వరలో చెల్లిస్తామని సీఎం చెప్పారు. నాడు పనులు చేసి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నవారి సమస్యల పరిష్కారాన్ని ముగ్గురు మంత్రులకు అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఈ అంశంపై ఎప్పటికప్పుడు చర్చించి....ప్రభుత్వం నుంచి నిబంధల ప్రకారం బిల్లులు మంజూరు అయ్యేలా చూసే బాధ్యతను అప్పగించారు.

## నిత్యం అన్నా క్యాంటీన్ల నిర్వహణ చూసుకోవాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు**



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శని వారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 ప్రాంతంలో ఉన్న అన్న క్యాంటీన్లలో, తాగునీటి సరఫరా వాడుక నీరు, కిచెన్ లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, భోజనంలో నాణ్యత, ప్రతిరోజు ఇస్తున్న టోకెన్ల వివరాలు నోడల్ ఆఫీసర్లు నిత్యం పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమతులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు.

## మృతుని ఆచూకీ కోసం పోలీసుల గాలింపు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన యువకుని ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు. ఈనెల 8వ తేదీన ఆంధ్ర జాతీయ కళాశాల సమీపంలోని తాతా రావు కాలనీలో అనుమానాస్పదంగా మృతి చెందిన ఓ యువకుడు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు. మృతుని వివరాలు తెలియకపోవడంతో ఆచూకీ తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మచిలీపట్నం సర్వజన ఆసు పత్రికి తరలించిన పోలీసులు యువకుడు చనిపోయి మూడు రోజులైన ప్పటికీ అతని కోసం ఎవరు రాకపోవడంతో మృతుని వివరాలు సేకరించేందుకు రంగంలోకి దిగిన పోలీసులు. మృతుని వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే ఇనగుదురుపేట పోలీసులకు తెలియజేయాలని కోరుతున్న పోలీసులు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం



నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా తాడేపల్లి మాదిగ సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్పర్సన్‌గా నియమితులైన డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని డాక్టర్ ఉండవల్లి శ్రీదేవికి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని భవిష్యత్తు రోజులలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం,, మాదిగ జాతిని సంక్షేమ రంగంలో ముందుకు తీసుకు వెళ్లడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు.

## నేడు ప్రభుత్వం ఆత్మార్పణ దినంగా ప్రత్యేక కార్యక్రమాలు



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : శ్రీ పొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా ఈనెల 15వ తేదీ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఆత్మార్పణ దినంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితోపాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలు తదితరులు హాజరవుతారు. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుందని.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులు, సిబ్బందికి సూచించారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా.. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.





## నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా పొన్నం బాలాజి, ఉపాధ్యక్షులుగా ఆరుదల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నీటి వినియోగదారు ల సంఘం (డబ్ల్యుయూఏ) ఎలక్షన్‌లో గుమ్మడి దుర్రు గ్రామ టి.సి మెంబర్లుగా 12 మందిని ఏకీ గ్రీవంగా ఎన్నుకున్నారు. పెనుగంచి ప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామ (డబ్ల్యు యూఏ) 5 మున్నేరు కమిటీ నీటి విని యోగదారుల సంఘం అధ్యక్షులుగా పొన్నం బాలాజి, ఉపాధ్యక్షులుగా ఆరుదల రమేష్, ఇరువురిని టి.సి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుమ్మడిదుర్రు గ్రామ రైతులు పొందూరు శ్రీనివాసరావు, యార్లగడ్డ విశ్వనాథం, మండేపూడి రామ్మో హనరావు, కంచేటి సత్యనారాయణ, మండేపూడి మనసు ధనరావు, పొన్నం కృష్ణా రావు ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

– పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్

## గౌడ కార్పొరేషన్ చైర్మన్‌గా గురుమూర్తి ప్రమాణస్వీకారం




**పామర్రు డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ–అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా వీరంకి వెంకట గురుమూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని బెంజ్ సర్కిల్ సమీపాన గల జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు అందించారు. శనివారం గురుమూర్తి జన్మదినం కూడా కావడంతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను కూడా ఇదే వేదికపై జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ తో పాటు కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శి తొండెపు దశరథ జనార్ధన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), వడ్డే రామకృష్ణ ప్రసాద్, తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, కార్యదర్శి ఈడే రేణుకా రావు లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే పామర్రు నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరై గురుమూర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**పామర్రు డిసెంబర్ 14 మేజర్ న్యూస్:** విజయవాడ బెంజ్ సర్కిల్ కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో వీరంకి వెంకట గురుమూర్తి పుట్టిన రోజు వేడుకలు, రాష్ట్ర గౌడ సంక్షేమ – అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యత స్వీకరణోత్సవంలో పామర్రు నియోజవర్గానికి చెందిన పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి అంబటి రాజ్యలక్ష్మి, మండల అధ్యక్షులు గుంప గంగాధర రావు, నాయకులు మేరుగు సురేష్, తోట గోపీనాథ్, మక్కిన శివ సుబ్రహ్మణ్యం తదితర నాయకులు పాల్గొని గురుమూర్తిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

### వీరంకి గురుమూర్తిని అభినందించిన నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వీరంకి గురుమూర్తినిలి "అభినందిస్తున్న రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య మచిలీపట్నం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన పార్టీ నాయకులు కోటి రామినీడు తదితరులు ఉన్నారు

### అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్:** విజయవాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేస్తూ రాష్ట్రమంతటా మద్యం షాపులలో వెనుకబడిన గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించినది కూటమి ప్రభుత్వమని. వీరంకి గురుమూర్తి పలు మార్లు ఉమ్మడి కృష్ణా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని, రాష్ట్ర బీసీ ఫెడరే షన్ డైరెక్టర్‌గా, 2014 – 19 వ సంవత్సరంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డైరెక్టర్ గా ఎన్నో సేవలను అందిం చారని, తెలుగుదేశం పార్టీలో వీరంకి గురుమూర్తి సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయనను నియమించడం చాలా సంతోషదాయకమంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.



### ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం డిసెంబర్ 15, 2024న తుమ్మలపల్లి క్షత్రియ కళాక్షేత్రంలో జరిగే అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యక్రమం ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండకూడదని, విజయవాడ నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేయాల్సిన వసతుల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని వచ్చిన ప్రతి ఒక్కరికి తాగునీటి సరఫరాలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, నిరంతరం పారిశుధ్య నిర్వహణ పక్కగా నిర్వహిస్తూ కార్యక్రమం జరిగే ముందు జరిగేటప్పుడు జరిగిన తర్వాత కూడా చర్యలు తీసుకోవాలని అందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ చూసుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జీవిజీఎస్వి ప్రసాద్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు సత్య కుమారి, సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999